## క్లుప్తంగా

### ఆసుపత్రిని సందర్శించిన పీఆర్‌సీ బృందం



వార్డును పరిశీలిస్తున్న శరవనకుమార్, వైద్యులు

**జమ్మికుంట:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పీఆర్‌సీ(పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఇండియా) డాక్టర్ శరవన్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందుతో కలిసి మంగళవారం సందర్శించారు. గర్భిణులు, బాలింతలు, రోగులు, బీపీ, డయాబెటిక్ సెంటర్, ఆపరేషన్ థియేటర్‌రూం, లేబర్‌రూం, జనరల్ వార్డులను సందర్శించారు. రోగులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూం వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ స్వామి, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### మున్సిపల్ అధికారుల తనిఖీ

**హుజూరాబాద్:** మున్సిపాలిటీ పరిధిలోని బేకరీలు, హోటళ్లలో మంగళవారం మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేని బేకరీ, హోటళ్లకు జరిమానా విధించామని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. తనిఖీల్లో మున్సిపల్ సీనియర్ సహాయకులు ఎండీ రషీద్, శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్విని, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ వినయ్, శానిటరీ జవాన్లు ఆర్.సుధీర్, రమేశ్, అనిల్‌కుమార్, కుమారస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాధనం దుర్వినియోగం



డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలిస్తున్న ప్రణవ్

**హుజూరాబాద్:** బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తయితే నిరుపేదలకు ఎందుకు పంపిణీ చేయలేదని, రూ.కోట్లతో నిర్మించిన ఇళ్లు నిరుపయోగంగా మారాయని ప్రజాధనం దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆరోపించారు. మంగళవారం పట్టణ శివారులోని గణేష్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించారు. ప్రస్తుత ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీగా ఉండి నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఎందుకు పంపిణీ చేయలేదో జవాబు ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పనులు, మరమ్మతులపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, అర్హులకు పంపిణీ జరిగేలా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. స్థానిక కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ జిల్లా, నియోజకవర్గానికి నిధులను తేవడంతో పూర్తిగా విఫలమయ్యారని, జమ్మికుంట, ఉప్పల్ రైల్వే స్టేషన్లను ఆధునీకీకరించాలన్నారు.

**అర్హులకు ఇళ్లు కేటాయించాలి**

**హుజూరాబాద్:** డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు కేటాయించేలా వొడితెల ప్రణవ్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మంగళవారం డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీగా ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి పంపిణీ చేయకుండా కాలం వెళ్లదీశారని, కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ముందస్తు అరెస్టు

**శంకరపట్నం:** సచివాలయం ఎదుట దూంధాం నిర్వహించేందుకు వెళ్లకుండా మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. సర్పంచ్‌గా కొనసాగికాలంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని బుధవారం సచివాలయం ఎదుట ధూం ధాం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని కాచాపూర్, కల్వల మాజీ సర్పంచ్‌లు కొండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్యఇతర మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేశారు.

### వ్యవసాయరంగాన్ని కేంద్రం విస్మరించింది

**ఇల్లందకుంట:** బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని విస్మరించిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము విమర్శించారు. మండలకేంద్రంలో మంగళవారం మాట్లాడారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగాన్ని పేద ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే విధంగా ఉందన్నారు. ఎరువులు విత్తనాల సబ్సిడీ గాలికొదిలేసిందన్నారు. పంటల బీమా పథకానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నికలు ఉన్నా రాష్ట్రాలకు వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాలకు మొండిచెయి చూపిందన్నారు. రాష్ట్రంపై వివక్ష తగదన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



శంకరపట్నం: మోడల్ స్కూల్‌లో టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు



హుజూరాబాద్: బహుమతి అందజేస్తున్న జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు

**హుజూరాబాద్:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మంగళవారం మండల స్థాయి ఫిజికల్‌సైన్స్ పోటీలు నిర్వహించారు. పి.యశ్వంత్‌రెడ్డి, మేరి ఏంజిల్, సాహిత్య, కె. గ్రీష్మ, అస్మిత, సహస్ర అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. ఈ మేరకు జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం సభ్యులు బహుమతులను ప్రదానం చేశారు. ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు ఉయాల శంకర్,ఎంఈవో శ్రీనివాస్,పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, టీచర్లు,సంఘం బాధ్యులు ఉన్నారు.

**జమ్మికుంట:** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో హేమలత బహుమతులు అందజేశారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి అమర్నాథ ప్రథమ, ఎం రాహుల్ (కొత్తపల్లి), శివసాయి వర్షిత(కేజీబీవీ), అశ్లేష(బాలుర జమ్మికుంట) ద్వితీయ, స్పందన (కోరపల్లి) సుప్రజ(కేజీబీవీ) తృతీయ స్థానాల్లో నిలిచారు. బాలుర హెచ్‌ఎం సదానందం, ఫిజిక్ సైన్స్ టీచర్లు స్వామి, స్రవంతి, దేవదాస్, రమేశ్, సంతోష్‌కుమార్, హేమలత, సురేఖ, బాలమణి, భాస్కర్‌రెడ్డి, కృష్ణమూర్తి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

**గంగాధర:** విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తితోపాటు అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈవో ప్రభాకర్‌రావు సూచించారు. బూర్గుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ గంగాధర ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలస్థాయి టాలెంట్ టెస్టు నిర్వహించారు. పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎంలు మల్లికార్జున్, అంజిరెడ్డి, ఫిజికల్ సైన్స్ టీచర్లు జగదీశ్వర్‌రెడ్డి, లక్ష్మీరాజం, నగేశ్, విజయ్, భూమయ్య, మంజుల, రాజమల్లయ్య, రాజబాబు, ప్రవీణ, లత, మల్లేశం, సత్యనారాయణ, శ్రీధర్, రాజయ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**చిగురుమామిడి:** ఇందుర్తి జెడ్పీపాఠశాలలో మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో అంజలి, సాత్విక (కేజీబీవీ), సిరివెన్నెల, సిరి, సాత్విక-చిన్నముల కనూర్ ఆదర్శపాఠశాల, ఐశ్వర్య-ఇందుర్తి, జస్వద -బొమ్మనపల్లి, అరుణ్-రేకొండ, సంకీర్తన-సుందరగిరి జెడ్పీపాఠశాలల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. జిల్లాస్థాయి సైన్స్ ప్రతిభా పరీక్షలో పాల్గొంటారని సైన్స్ టీచర్ బి, ఓదెలు కుమార్ తెలిపారు. కన్సోలేషన్ సర్టిఫికెట్లు హెచ్‌ఎం జయప్రద పంపిణీ చేశారు. సైన్స్ టీచర్లు సరోజన, మాధవి, ముక్తిప్రసాద్, రాయమల్లు, శ్రీలతదేవి, చంద్రశేఖర్, చంద్రకళ, కమలాకర్, వేణుగోపాల్, మున్నానాయక్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

**సైదాపూర్:** మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాలకు చెందిన ధరణి, వరుణ్ జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టుకి ఎంపికయ్యారని ఫిన్సిపాల్ సంపత్‌కుమార్ తెలిపారు. వెన్కెపల్లిఉన్నత పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ కుమార్, ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్,రజనీకాంత్‌లు ఉన్నారు.

**శంకరపట్నం:** కేశవపట్నం మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెస్ట్ నిర్వహించగా ప్రతిభ కనబర్చిన రఘునాథ్‌రెడ్డి (ప్రథమ) అభినయ్(ద్వితీయ)కు ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ బహుమతులు అందజేశారు. సాయి గణేశ్, పూజిత, అచ్యుత్ , ముసాబులకు కన్సోలేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రిన్స్‌పాల్ సరిత, శంకర్‌నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



శంకరపట్నం: బహుమతులందిస్తున్న జగదీశ్వర్



చిగురుమామిడి: ఇందుర్తిలో హెచ్‌ఎం జయప్రద



గంగాధర: విద్యార్థులతో ఎంఈవో, టీచర్లు

# లెప్రసీపై ఆందోళన చెందొద్దు



మాట్లాడుతున్న వైద్యాధికారి సుధారాణి





మాట్లాడుతున్న అధ్యాపకుడు డాక్టర్ గణేశ్

**ఇల్లందకుంట:** సరైన సమయంలో కుష్టు వ్యాధికి చికిత్స తీసుకుంటే ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా లెప్రసీ, అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ సుధారాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సమాజంలో లెప్రసీపై ఉన్న అపోహలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒంటిపై తెల్లమచ్చలు, స్పర్శ లేనట్లయితే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. కొన్ని రకాల మచ్చలు విటమిన్ లోపం వల్ల వచ్చే అవకాశం ఉందన్నారు. సరైన చికిత్సతో వ్యాధి నయమవుతుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ తులసీదాస్, ఇల్లందకుంట పాఠశాల హెచ్‌ఎం జయప్రకాష్, డాక్టర్ నిక్కత్, కల్యాణ్ శ్యామల, శ్రీనివాస్ రోజా పాల్గొన్నారు.

**క్యాన్సర్‌పై అవగాహన**

**జమ్మికుంట:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, హెల్త్‌కబ్ల్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించారు. జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ గణేశ్ మాట్లాడుతూ క్యాన్సర్ రకాలు, అందుకు కారణమైన కారకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆహారపు అలవాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అధ్యాపకులు శ్యామల, శ్రీనివాస్, మాధవి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

### సన్మానం



సత్యప్రసన్నరెడ్డిని సన్మానిస్తున్న పద్మ, వందన

**రామడుగు:** ప్రపంచ కప్ మహిళా ఖోఖో టీమ్ కోచ్‌గా వ్యవహరించి కప్ సాధించడానికి కృషి చేసిన కోచ్ నరేశ్‌ను వెలిచాల గ్రామానికి చెందిన యువకులు మంగళవారం సన్మానించారు. యువకులు నర్సింగం, దిలీప్, నవీన్, శ్రీనివాస్, వీర్ల శ్రావణ్‌లు పాల్గొన్నారు.

**రామడుగు:** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా రెండోసారి నియామకమైన కర్ర సత్యప్రసన్నరెడ్డిని పలువురు మహిళా నాయకులు గోపాల్‌రావుపేటలోని ఆమె స్వగృహంలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో మహిళా నాయకులు చింతిరెడ్డి పద్మ, కవ్వ పద్మ, పాకాల వందన పాల్గొన్నారు.

### నియామకం

**గంగాధర:** తెలంగాణ న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని గర్షకుర్తి గ్రామానికి చెందిన దూస గౌరీశం నియామకమయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామానికి చెందిన న్యాయవాది తెలంగాణ న్యాయ వేదిక అధ్యక్షుడిగా ఎంపికకావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**తిమ్మాపూర్:** తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ మురహరి బుద్ధారం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ కమిటీ నియామకం జరిగింది. అధ్యక్షుడిగా జంగ శ్రీనివాస్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో ఏ కార్మికుడికైనా విధానపరమైన అన్యాయం జరిగినా, లేబర్ కార్యాలయంలో లేదా ఇతర కార్యాలయాలలో వీరికి సంబంధించిన ప్రభుత్వ పనులలో నిర్లక్ష్యం జరిగితే ఏఎన్టీయూసీ ఫెడరేషన్ కార్మిక విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. కార్మికులకు న్యాయం చేసే వరకు ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ లీగల్ సెల్ టీమ్ సహకారంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫెడరేషన్ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ పోరండ్ల నరసింహారాములు, రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శరణ్యరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

### క్షీరాభిషేకం



హుజూరాబాద్ : క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

**హుజూరాబాద్:** పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని, ప్రాణాంతక వ్యాధుల మెడిసిన్స్‌పై కస్టమ్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వడం శుభపరిణామని, రూ.50 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపు గొప్పవిషయమని అభివర్ణించారు. నాయకులు వేణు, రాజు, ప్రభాకర్, సుమన్, శ్రీనివాస్, రాజశేఖర్, రమేష్, సంజీవరెడ్డి, సంజీవ్, సారయ్య,నగేష్, కిరణ్, మాడిశెట్టి చందర్ ఉన్నారు.

**శంకరపట్నం:** సామాన్యులకు మేలు జరిగేలా కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చిత్రపటాలకు బీజేపీ నాయకులు కేశవపట్నం అంబేద్కర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు అనిల్, వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి, దండు కొంరయ్య, నరేందర్, రాజు, అశోక్, వెంకటలక్ష్మి, శ్రీనివాస్, శివారెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ



తిమ్మాపూర్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**హుజూరాబాద్:** మండలంలోని ధర్మరాజుపల్లి, కనుకులగిద్దె, జూపాక, రాంపూర్, వెంకట్రావ్‌పల్లె తదితర గ్రామాల్లో వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మహాసభ పోస్టర్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. 7న హైదరాబాద్‌లో జరిగే మహాకళా ప్రదర్శనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్‌చార్జి తుంగ ఆంజనేయులు, నాయకులు దేవునూరి రవీందర్, హుజూరాబాద్ మండల అధ్యక్షులు ఇమ్మడి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

**తిమ్మాపూర్:** మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అలువాల సంపత్ లక్ష డప్పులు వేల గొంతుకల పోస్టర్‌ను బెజ్జంకి అనిల్‌తో కలిసి ఆవిష్కరించారు. సభకు ఇంటికో డప్పు, ఊరికో బస్సుతో బయల్దేరి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, బోయిని కొమురయ్య, కనకం అంజిబాబు, మాతంగి లక్ష్మణ్ , వంతడుపులసంపత్, మాతంగి శంకర్, పార్నంది జలపతి, బోయిని తిరుపతి, కన్నం నరసన్న, అలవాల శంకర్, బుర్ర రవి, ఖమ్మం కృష్ణ, సాగర్, సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### కేసు నమోదు

**జమ్మికుంట:** దాడికి పాల్పడిన మహిళపై మంగళవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. పట్టణంలోని మారుతినగర్‌కు చెందిన లింగయ్యను లక్ష్మి అనే మహిళ బూతులు తిడుతూ చెప్పుతో దాడి చేసిందని బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. లక్ష్మి కూలీ పనులకు వెళ్తుండగా లింగయ్య బూతులు తిడుతూ, అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

**జమ్మికుంట:** భూ వివాదంలో ఐదుగురిపై మంగళవారం కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి తెలిపారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో గతేడాది ఓ వ్యక్తి భూమి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఈక్రమంలో కొత్తపల్లికి ముగ్గురు వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లు తయారు చేశారు. మరో ఇద్దరి సహకారంతో భూమి సరిహద్దులు తొలగించి మట్టిపోసి టెంట్ వేశారు. మా భూమిలోకి ఎందుకు వచ్చారని అడిగితే బూతులు తిడుతూ చంపుతామని బెదిరింపులకు పాల్పడుతూ ప్రెస్‌మీట్ పెట్టి మీడియా ముందు బదునాం చేస్తున్నారని భూమి కొనుగోలు వ్యక్తి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని వివరించారు.

### రుద్రారం హైస్కూల్‌లో మాక్ పోలింగ్

**రామడుగు:** మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు క్లాస్ లీడర్లను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారని ఎన్నికల నిర్వాహకులు అవధూత శ్రీనివాస్, లిల్లీ సరోజని తెలిపారు. లీడర్లను హెచ్‌ఎం రంగనాథశర్మ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థిని



**శంకరపట్నం:** మండలంలోని మొలంగూర్ గ్రామం శ్మశాన వాటికలో బోర్‌మోటార్ ఆరు మాసాలుగా పని చేయడం లేదు. గ్రామప్రత్యేక అధికారి, తహసీల్దార్ భాస్కర్‌కు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నామని, ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి బోర్‌మోటార్‌కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
భాస్కర్, గ్రామప్రత్యేక అధికారి, తహసీల్దార్, సెల్‌నం: 89194 63792

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

## ఆధ్యాత్మికం

**రథసప్తమి వేడుకలు**



చిగురుమామిడి: హోమం నిర్వహిస్తున్న అర్చకులు



రామడుగు: పూజలు చేస్తున్న భక్తులు



గంగాధర: విరాళం అందజేస్తున్న దాతలు

**చిగురుమామిడి:** మండలంలోని సుందరగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఆదిత్యహృదయ హోమం నిర్వహించారు. రథసప్తమి రోజున సూర్యభగవానుడిని ధ్యానించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. వేడుకలు ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ ధర్మకర్త గట్టుమల్లుయాదవ్, దాసరి పద్మ, కంది శంకర్, తిరుపతి, బొల్లబత్తిని రవీందర్, సత్యనారాయణ, దేవేందర్, రాజు, నిజానం శ్రీనివాస్, రంజిత్, రాజ్‌కుమార్ ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

**ఆలయ నిర్మాణానికి విరాళం**

**గంగాధర:** మండల కేంద్రంలో శిథిలమైన పురాతన వేంకటేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి పలువురు దాతలు విరాళం అందజేశారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్ రూ.ఇరవైవేలు, గంగాధర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ వేముల భాస్కర్ రూ.15 వేలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.

**హనుమాన్ ఆలయంలో పూజలు**

**రామడుగు:** మండలంలోని గోపాల్‌రావుపేటలో నిర్మిస్తున్న శ్రీహనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించి 41 రోజుల కావడంతో మంగళవారం భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు. కరీంనగర్‌కు చెందిన వైశ్య సంఘం వెండి తమలపాకుల హారం అందజేశారు.

### ఓటరు జాబితాపై సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో మధుసూదన్

**చిగురుమామిడి:** ఓటరు జాబితాలో పేరు నమోదు, సవరణకు అవకాశం ఉందని ఎంపీడీఓ మధుసూదన్ తెలిపారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఓటర్ల చేర్పు, తొలగింపుపై అన్ని రాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణకు ప్రభుత్వం రెండోసారి అవకాశం కల్పించిందన్నారు. ఆల్ పార్టీ మీటింగ్‌లో బీఎస్పీ జిల్లా నాయకులు బోయిని బాబు, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్‌కుమార్, ధర్మసమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు జిల్లెల్ల సురేశ్, రేకొండ, పీచుపల్లి, రామంచ, ముదిమాణిక్యం, నవాబుపేట్ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**హుజూరాబాద్:** మండలంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం డెల్ఫీ-టీవీఎస్ టెక్నాలజీస్ సంస్థ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ తెలిపారు. కళాశాలలోని వివిధ బ్రాంచ్‌ల విద్యార్థులు హాజరు కాగా కంపెనీ ప్రతినిధులు ఉద్యోగ ఎంపిక పరీక్ష నిర్వహించి 116 మందిని ఎంపిక చేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులనుద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వర్‌రావు మాట్లాడారు. ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవడంపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ సతీశ్‌కుమార్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఇంద్రనీల్, రిజిస్ట్రార్ డాక్టర్ రాజేశ్వర్‌రావు, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి కె. విజయలక్ష్మి, వివిధ విభాగాధిపతులు శుభాకాంక్షలు తెలిపారు.

### 'మాలల అణచివేతకు కుట్ర'

**చొప్పదండి:** శాసన మండలిలో రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను అణచివేసేందుకు కుట్ర పన్నుతోందని మాల మహానాడు చొప్పదండిశాఖ అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య విమర్శించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2024 కులగణన ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయకుండా 2011 ప్రకారం ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. మాలల సహనాన్ని రేవంత్‌రెడ్డి సర్కార్ పరీక్షిస్తోందని, రిజర్వేషన్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### విద్యార్థులకు అభినందన

**కరీంనగర్:** మల్కాపూర్ రోడ్డులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మంగళవారం అభినందించారు. ఏటా ఫిబ్రవరి నెల మొదటి శనివారం రౌండ్ టేబుల్ ఇండియా స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి బధిరుల ఆటల పోటీల్లో ఈ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో 15 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొని, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి, 12 బహుమతులు గెలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయుడు మోహన్‌రావు తెలిపారు.